# చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిది ఏమీ ఉండదని నిరూపించిన

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





కుప్పం:: ఎల్లో సింగం న్యూస్

చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిది ఏమీ ఉండదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరూపించారని పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కొనియాడారు. కుప్పం నియోజక వర్గంలో హంద్రీనీవా కాలవల విస్తరణ పనుల నేపథ్యంలో కృష్ణమ్మకు జల హారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి విక్కుర్తి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి, పూలదండతో సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు , శ్రీనివాస్‌లు కొద్దిసేపు ముచ్చటించు కున్నారు. మంచినీటి, సాగునీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. హంద్రీనీవా కాలవల మంచినీటి, సాగునీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. హంద్రీనీవా కాలవల విస్తరణ పనుల ద్వారా కుప్పం నియోజకవర్గంలో చివరి భూముల వరకు కృష్ణా జలాలు చేరతాయని ఈ సందర్భంగా శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో అవనిగడ్డ నియోజకవర్గ కూటమి నేత కొద్దిసేపు ముచ్చటించడం అవనిగడ్డ నియోజక వర్గంలో చర్చనీయాంశంగా మారింది.

## గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజుకు ఘన స్వాగతం





విజయనగరం, : ఎల్లో సింగం న్యూస్

గోవా గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజుకు ఘనస్వాగతం లభించింది. గవర్నర్ గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా ఆదివారం జిల్లాకు విచ్చేశారు. ఆయనకు స్థానిక అశోక్ బంగ్లా వద్ద ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కుటుంబ సభ్యులు, ఇంచార్జి ఆర్డీవో మురళి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బంగ్లాకు చేరుకొని, అశోక్ గజపతిరాజుకు పుష్ప గుచ్ఛం అందజేసి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమాలతో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ అవార్డును అందుకున్న మానస...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

స్టేట్ లెవెల్ సేవా రత్న అవార్డు - 2025" ను ప్రజా సంకల్పవేదిక జిల్లా అధ్యక్షురా లు గోనా మానస, క్లైవ్ కూపర్, చిలకల పల్లి శ్రీనివాసరావు కు అందజేశారు. ఆదివారం విశాఖపట్టణం లో జరిగిన ప్రజాసంకల్పవేదిక ఉత్తరాంధ్ర జిల్లాల విస్తృతస్థాయి సమావేశంలో ఈ అవార్డు లను అందజేశారు.,

## కీ!!శే!! దాశరథి శత జయంతి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న మన సిరమ్మ





ఈ రోజు శ్రీ గంటి మురళీధర్ ఆధ్వర్యంలో విశాఖపట్నం లో అల్లూరి విజ్ఞాన కేంద్రం, డాబాగార్డెన్స్ నందు నిర్వహించే కీ!!శే!! దాశరథి గారి శత జయంతి ఉత్సవాలు కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సీ.పీ.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త గౌరవ నీ!! శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాశరథి తన రచనలతో సమాజానికి దిక్సూచిగా పని చేశారన్నారు. సమాజానికి ప్రభావితం చేయ కలిగే రచనలు మాత్రమే వ్రాసారని ఇది వారి గొప్ప తనానికి నిదర్శన మన్నారు. దాశరథి గారిని ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఒక్కరూ ఆయన బాటలో నడవాలన్నారు.

## ఘనంగా ఆదిభట్ల 161వ జయంతి వేడుకలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పంచముఖి పరమేశ్వర ,లయ బ్రహ్మ , హరికథా పితామహులు ఆదిభట్ల నారా యణదాసు 161వ జయంతిని ఆదిభట్ల ఫౌండేషన్ ఆనంద నారాయణ దాసు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు చీరలు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పి వి పద్మనాభం ఉప ఖజానా అధికారి,ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ మూర్తి నాయుడు లు పాల్గొన్నా రు. అజ్జాడ గ్రామంలో జన్మించిన హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసు ముని మనవడు ఆనంద్ నారా యణ దాసు తమ స్వగ్రామం సందర్శిం చి వారి జ్ఞాపకార్థంగా మహిళలకు చీర లు పంపిణీ చేశారు చేశారు. సాహిత్య రూపంలో, కథల రూపంలో ఆదిభట్ల నా రాయణ వారి జీవిత చరిత్ర నేటి తరాని కి తెలియపరచాలని ఆకాంక్షించారు...

## దేవుని చెరువులోని బాల గణేష్ యూత్, శివాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో పూజా కార్యక్రమాలలో పాల్గొన్న... లంక లితీష్..



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం...ఎల్లో సింగం న్యూస్

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలోని దేవుని చెరువులోని బాల గణేష్ యూత్, శివాలయం దగ్గర ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ వినాయకుని విగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు....ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రులలో దేవుడు చెరువులోని బాల గణేష్ యూత్, శివాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల నందు లంక లితీష్ వినాయకుని పూజా కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొని, అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా సహాయంగా 5000 /- రూపాయలను విరాళంగా అందజేశారు...ఈ కార్యక్రమం తెలుగు యువత, విగ్రహ కమిటీ మెంబర్లు,భక్తులు పాల్గొన్నారు...

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా

# ఘనంగా మెగా రక్తదాన శిబిరం

నందిగామ (ఎల్లో సింగం)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన పురస్కారాలలో భాగంగా నందిగామ పట్టణం క్లాత్ మర్చంట్ హాల్ నందు ఆదివారం నాడు ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% రక్తదానం మహత్తరమైన దానం అని, ఒక బిందువైన రక్తం అనేక ప్రాణాలను రక్షించే శక్తి కలిగి ఉందని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా సమాజానికి ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువత, సేవాసంస్థల ప్రతినిధులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానంలో పాల్గొన్న యువకులు, మహిళలు సమాజంలో మానవత్వం నిలబెట్టే పథంలో పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారని ఆమె ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, సేవా సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# ఘనంగా వినాయకుడి నిమజ్జనం..

## పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి (ఎల్లో సింగం)

వినాయక నిమజ్జన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన వినాయకుడికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక సాగర్ వరకు ర్యాలీ గా వినాయక సాగర్ కు చేరుకుని నిమజ్జనం చేశారు. నగరపాలక సంస్థ నుండి విగ్రహ ఊరేగింపులో ఉద్యోగులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ నగరపాలక ఆధ్వర్యంలో, పోలీస్, తుడా, ఫైర్, తదితర విభాగాల ఆధ్వర్యంలో వినాయక సాగర్ లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. నిమజ్జనకు వచ్చేవారు కూడా చాలా జాగ్రత్తగా వచ్చి నిమజ్జనం చేయాలని అన్నారు. నలుమూలలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, అందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

**3.55 లక్షల రూపాయలు పలికిన లడ్డు.**

తిరుపతి నగరపాలక సంస్థలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో ఏర్పాటు చేసిన లడ్డును 3.55 లక్షల రూపాయలు పలికింది. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన.లడ్డును ప్రతి ఏడాది వేలం పాట నిర్వహిస్తారు. ఈ ఏడాది నిర్వహించిన వేలం పాట పోటాపోటీగా జరిగింది. ఇందులో ఇంజినీరింగ్ అధికారులు 3.55 లక్షల రూపాయలకు పాడి దక్కించుకున్నారు. వేలం పాటలో దక్కించుకున్న లడ్డు ను నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్ కు లడ్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, తదితరులు పాల్గొన్నారు.





# పెరుగుతున్న పర్యాటకుల తాకిడి లోపిస్తున్న భద్రత



(బాపట్ల జిల్లా న్యూస్ 31, ఎల్లో సింగం ప్రతినిధి)

ఆంధ్ర గోవాగా పేరుగాంచిన బాపట్ల సూర్యలంక బీచ్ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశంగా మారింది.. భద్రతాపరమైన అంశాలలో సూర్యాంక బీచ్ ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉన్నది.బాపట్ల సూర్యలంక బీచ్ కు సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు సందర్శించడం పరిపాటిగా మారింది. సుమారు శని ఆదివారం దినాలలో 20 వేల మంది పర్యాటకులు సముద్ర స్నానాలు చేస్తున్నారు. వీరిలో చాలామంది హైదరాబాదు నుండి వస్తున్నారు.

చాలామంది యువకులు మద్యం మత్తులో సముద్రం లోపలికి వెళ్లి ప్రాణాలు కోల్పోవడం ఇంతకుముందు చూసాం. మరి కొంతమంది యువకులు అలలు తాకిడితో లోపలికి వెళ్లిపోవడం మెరైన్ పోలీసులు వారిని రక్షించడం కూడా చూశాం.అంతా బాగానే ఉంది కానీ పర్యాటకులతో సందడి చేస్తున్న సూర్యలంక బీచ్ లో కనీసం ప్రాథమిక చికిత్స కేంద్రం లేకపోవడం ఎంతో శోచనీయమని బాపట్ల జిల్లా జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పర్రే కోటయ్య అభిప్రాయం వ్యక్తపరిచారు. అంతేకాదు అంబులెన్స్ కూడా ఎప్పుడూ బీచ్ దగ్గర అందుబాటులో ఉండాలని, శని ఆదివారం దినాలలో పోలీస్ కానిస్టేబుల్ సంఖ్య బీచ్ దగ్గర పెంచాలని జిల్లా అధికారులను స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మను డాక్టర్ కోటయ్య కోరారు.

# ఆర్ఎంపీల ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్

నందిగామ ఎల్లో సింగం

డివిజన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అ అమ్మ డయాగ్నస్టిక్స్ సెంటర్ వారి సహకారంతో నిర్వహించిన ఆర్ఎంపీల ఆత్మీయ సమావేశం ఆదివారం నాడు నందిగామ పట్టణం రైతుపేట ఓసి క్లబ్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ %-% గ్రామీణ వైద్యులు పల్లె ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను అందిస్తూ సమాజానికి అండగా నిలుస్తారని, వారిని గ్రామ దేవుళ్లతో సమానం చేయవచ్చని ప్రశంసించారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామీణ వైద్యులే ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో గ్రామీణ వైద్యులే ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడుతున్నారని,వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు.కార్యక్రమం అనంతరం సురాబత్తుల కోటేశ్వరరావు (అమ్మ కోటి) కుమార్తె మేఘన జన్మదిన వేడుకలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని మేఘనకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, నందిగామ డివిఆర్ గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, కూటమి నేతలు, సంఘానికి చెందిన ప్రతినిధులు,వైద్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# వినయ్ కు అభినందనలు




సీతంపేట ఆగస్ట్ 31(ఎల్లో సింగం)

సీతంపేట మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన సీధికి చెందినగేదెల వినయ్ కేరళలోని కాలికట్ ఎన్ఐటి నిర్వహించిన 21వ కన్వకేషన్లోసివిల్ ఇంజనీరింగ్ విభాగంలోని ఎన్విరాన్మెంటల్ జియోటెక్ స్పెషలైజేషన్లోఎంటెక్ డిగ్రీను అందుకున్నారు. దీంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు గేదెల జనార్ధన్ టిచర్ అస్సిస్టెంట్ ప్రొఫెసర్ రవి అభినందనలు తెలిపారు. సాధారణ గిరిజన నుంచిదేశప్రఖ్యాతవిద్యాసంస్థఎన్ఐటిలో ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన వినయన్ను పలువురుఅభినందించారు.

# కూటమి ప్రభుత్వంతోనే మహిళాభ్యున్నతి

- సూపర్ సిక్స్... సూపర్ హిట్ మాట ఇచ్చాం.. నిలబెట్టు కున్నాం
- సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహిళల పాలాభిషేకం
- స్త్రీ శక్తి పథకంతో మహిళల్లో ఆత్మ గౌరవం, సాధికారత
- తల్లీ, చెల్లి విలువ తెలియని జగన్ రెడ్డికి మహిళల విలువేం తెలుసు..
- స్త్రీ శక్తి సక్సెస్ సభలో మంత్రి సుభాష్







రామచంద్రపురం, ఎల్లో సింగం న్యూస్

రాష్ట్రం లో ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా,ఆర్థికంగా పైకి తీసుకొచ్చి, వారి కాళ్లపై వాళ్లు నిలబడి స్వయం అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనతో ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ ద్రాక్షారామంలో నియోజకవర్గస్థాయి "స్త్రీ శక్తి- ఉచిత బస్సు పథకం సక్సెస్ సమావేశం" నిర్వహించారు. తొలుత కూటమి ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న పలు సంక్షేమాలపై పలువురు మహిళలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన

మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఏడాది తిరగకుండానే 90 శాతం హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసారన్నారు. కుటుంబ వ్యవస్థలో ముఖ్య భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందు కోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల రూపాయల భారం పడుతుందని, ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. ముఖ్యంగా బాలురతో పాటు, బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా తల్లికి వందనం పథకం అని, పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలనే ఆలోచనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకు అండగా నిలిచారని తెలిపారు.

ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి, మహిళలకు ఆర్థికంగా భరోసా ఇవ్వడం జరుగుతుందని, మహిళా ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి, మహిళలకు ఆర్థికంగా భరోసా ఇవ్వడం జరుగుతుందని, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో స్త్రీ శక్తి అమలు చేశారని, పథకం అమలు తర్వాత మహిళల ప్రయాణ సంఖ్య 40 శాతం నుంచి అనూహ్యంగా 67 శాతానికి పెరిగిందని, ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం సాగించవచ్చు అన్నారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందిని, రాష్ట్ర వ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షల మంది మహిళలు, బాలికలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తూతున్నారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు, ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం వారికి లభిస్తుందని తెలిపారు.

స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబంలో ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుందన్నారు. అలాగే దీపం -2 పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా అందజేయడంతో పేద మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గిందిని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, బళ్ళ లక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, పెద్ద ఎత్తున వీర మహిళలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకతాయిల భరతం పట్టేందుకు ప్రత్యేకంగా 'శక్తి టీమ్స్

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్
- ఆరుగురు సభ్యులతోఐదుబృందాలుగా 30మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేసామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్
- ఒక్కొక్క బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్
- శక్తి టీమ్స్ ను పర్యవేక్షణాధికారిగా అదనపు ఎస్పీ (పరిపాలన) నియమించామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్





విజయనగరం, ఎల్లో సింగం న్యూస్

జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు శక్తి టీమ్స్ ను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగస్టు 31న తెలిపారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రాష్ట్రంలో మహిళలపట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్'ను జిల్లాలో ఏర్పాటు చేసామన్నారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో సందర్శించి, మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో విజయనగరం, బొబ్బిలి మరియు రాజాం పట్టణాలలో ఆరుగురు పోలీసు సిబ్బందితో ఐదు బృందాలుగా 30మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేసామని, ఒక్కొక్క బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తారని జిల్లా తెలిపారు. శక్తి ఎస్.ఓ.ఎస్.కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని సమస్యలను చట్టబద్దంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందిం చిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించడంతో పాటు, మహిళల మొబైల్స్ ఫోన్లలో శక్తి (ఎస్.ఓ.ఎస్) యాప్ను నిక్షిప్తం చేయడం, రిజిస్ట్రేషను చేయిస్తున్నామన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరిస్తున్నామన్నారు. ఈ బృందాల పని తీరును అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. ఈ బృందాలు స్కూల్స్, కళాశాలలను సందర్శించి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో శక్తి వారియర్స్ కొన్ని బృందాలను నియమిస్తున్నామన్నారు. ఈ బృందాల్లో యాక్టివ్గా ఉండే విద్యార్థినులను లీడ్ వారియర్ గా నియమిస్తున్నా మన్నారు. అంతేకాకుండా, విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం, విశ్వాసం పెంపొందించి, ఆపద సమయంలో తమను తాము రక్షించు కొనేందుకు సెల్ఫ్ డిఫెన్సు టెక్నిక్స్ ను కూడా కళాశాలలు, పాఠశాలలో నేర్పిస్తున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేకంగా మహిళా ట్రైనర్ను నియమించి, పిఈటిలకు కొన్ని మెళుకువలను నేర్పించి, వారి సహకారంతో విద్యార్థినులు చైతన్యపరుస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వై.వి.బి. రాజేంద్రప్రసాద్



తిరుపతిఎల్లో సింగం న్యూస్

తిరుపతి నగరంలో 34వ డివిజన్ రైల్వే కాలనీ లో సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వేడుకలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి , పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిలుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగుణమ్మ.వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వై.వి.బి రాజేంద్ర ప్రసాద్, సుగుణమ్మ.అనంతరం రాజేంద్రప్రసాద్, సుగుణమ్మలు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, విఘ్నాలు తొలగిపోయి రాబోయే రోజుల్లో ప్రకృతి వైపరీత్యాలు లేకుండా ప్రతి కుటుంబం సుఖ శాంతులతో జీవించాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు తెలియజేశారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మాదిరే ఆంధ్ర రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆ వినాయకుని కోరుకున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ , తిరుపతి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగుణమ్మ, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి , పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనంజయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం:ఎమ్మెల్యే కోండ్రు

**- ఏ ఎం సీ పదవికి వన్నెతేవాలి**
**- జిల్లాలో రాజాం ఏ ఎం సీ ముందు వరసలో ఉండాలి**
**- నూతన పాలకమండలి చైర్మన్, వైస్ చైర్మన్,సభ్యుల ప్రమాణ స్వీకారంలో: ఎమ్మెల్యే కోండ్రు - ఎంపీ కలిశెట్టి**

రాజాం మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తో పాటు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.ముందుగా రాజాం శ్రీ పోలిపల్లి అమ్మవారి ఆలయంవద్ద మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి చైర్మన్ ,వైస్ చైర్మన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ,ఎంపీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కి ,ఎంపీ కి , ఏఎంసీ నూతన పాలక మండలికి ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానుతో కలిసి,భారీ సంఖ్యలో ర్యాలీ గా మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు వెళ్లారు.వేల సంఖ్యలో పాల్గొన్న అభిమానులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అభివాదం చేసారు.నూతన పాలక మండలి చైర్మన్ గురవాణ పార్వతి ,వైస్ చైర్మన్ లచ్చుభుక్త ధనలక్ష్మి ,ఏఎంసీ పాలక మండలి సభ్యులు గురవాన ధనుంజయరావు, ఎలకల దుర్గా ప్రసాద్, తమ్మినేని ఝాన్సీ,జి జగన్ మోహన్,బోనుల రమణమ్మ, ఎడ్ల అసిరి నాయుడు, కేత శంకర్, పొన్నాడ భీమేశ్వర రావు,జి వి జగన్ బాబు, డబ్బాడ కృష్ణ, లెంక పార్వతి, గుడివాడ చిన్నం నాయుడు మార్కెట్ యార్డు వద్ద ప్రమాణం చేసి, బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు ముఖ్యమంత్రి చంద్రబాబు సముచిత స్థానం కల్పిస్తారని స్పష్టం చేశారు.మూడు పార్టీల కలయికతో బలమైన మార్కెట్ యార్డు కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీ ఆధ్వర్యంలో యార్డ్ కూడా అంతే బలోపేతం కావాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఏఎంసీల కంటే ముందంజలో రాజాం ఏఎంసీ ముందువరుసలోఉండాలని ఆకాంక్షించారు. ఆ పదవికి వన్నె తేవాలని ఎమ్మెల్యే కోండ్రు పేర్కొన్నారు.తనపై పూర్తి విశ్వాసం ఉంచి మార్కెట్ యార్డుకు ఛైర్మన్ గా నియమించిన పార్టీ అధిష్టానానికి రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కు మార్కెట్ యార్డు చైర్మన్ గురవాణ పార్వతి,లచ్చుభుక్త ధనలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సమస్యలే లేకుండా చేసేందుకు యార్డు



తరుపున కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు,కోండ్రు జగదీష్,గురవాణ నారాయణ రావు,కిమిడి అశోక్ కుమార్,గట్టి భాను, పిన్నింటి మోహన రావు,దూబ ధర్మారావు,మహేష్,వల్లూరి గణేష్,సమతం శ్రీను, లచ్చుభుక్త కృష్ణమూర్తి,అప్పల నాయుడు, కోటగిరి నారాయణ రావు, యూ పి రాజు తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజానికి గ్రామీణ వైద్యులే శక్తి

**- గ్రామీణ ప్రజల కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**
**- శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**




నందిగామ ఎల్లో సింగం న్యూస్

నందిగామ పట్టణంలో గార్డెన్స్ నందు రూరల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం – %ాూాా% వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాథమిక వైద్య సంఘాల సమైక్య ఆంధ్రప్రదేశ్ అనుబంధ సంస్థ రాష్ట్ర, జిల్లా, డివిజన్, నియోజకవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు మాట్లాడుతూ ఆరోగ్య సమాజానికి గ్రామీణ వైద్యులే శక్తి అని అన్నారు. గ్రామాల్లో వైద్య సేవలు అందించడం ఒక పవిత్రమైన కర్తవ్యమని" ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో గ్రామీణ వైద్యుల పాత్ర అమూల్యమని, అతి చిన్న వ్యాధి నుంచి ప్రాణాపాయ పరిస్థితి వరకు తొలిసారిగా అందుబాటులో ఉండేది వీరే అని అన్నారు.
ప్రతి గ్రామంలో ప్రజలకు నాణ్యమైన, చవకైన వైద్యం అందించడంలో మీరు చూపుతున్న త్యాగం, సేవాభావం అభినందనీయమని ఆయన తెలిపారు. కొత్త తరం వైద్యులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి గ్రామీణ ప్రజలకు మరింత మేలుచేసే విధంగా ముందుకు రావాలని సూచించారు.అలాగే, ప్రజల ఆరోగ్య చైతన్యాన్ని పెంచేందుకు ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, నిరంతర వైద్య పర్యవేక్షణ నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రజల కోసం గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని" హామీ ఇచ్చారు.

# ధర్మవరం పట్టణంలో గణపతి నిమజ్జన కార్యక్రమం విజయవంతం

ధర్మవరం : ఎల్లో సింగం న్యూస్



ధర్మవరం పట్టణంలో ఆదివారం నిర్వహించిన గణపతి నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, విజయవం తంగా ముగిసింది. పట్టణ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని విధాలా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేయగా, అధికారులు వాటిని సమర్ధవంతంగా అమలు చేశారు. ప్రజల సౌకర్యార్థం మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచనల మేరకు విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేయడానికి రెండు భారీ క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, వీధుల్లో ఎలాంటి అంతరాయం లేకుండా నిమజ్జనాలు సజావుగా జరగడానికి తగిన భద్రతా చర్యలు చేపట్టారు. విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేయడానికి రెండు భారీ క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, వీధుల్లో ఎలాంటి అంతరాయం లేకుండా నిమజ్జనాలు సజావుగా జరగడానికి తగిన భద్రతా చర్యలు చేపట్టారు. పోలీసు శాఖతో పాటు మున్సిపల్, వైద్య, విద్యుత్తు, అగ్నిమాపక తదితర శాఖల అధికారులను సమన్వయం చేసి నిమజ్జన సమయంలో ఎటువంటి సమస్య తలెత్తకుండా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు నిమజ్జన కార్యక్రమంలో ప్రారంభం నుండి ముగింపు వరకు సక్రియంగా పాల్గొన్నారు. విగ్రహాల ఊరేగింపు నుంచి చెరువు వద్ద నిమజ్జనం వరకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించారు. ఏ చిన్న సమస్య తలెత్తినా సంబంధిత శాఖ అధికారులతో వెంటనే చర్చించి తక్షణ చర్యలు తీసుకోవడంతో భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగడానికి అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేశాం. పోలీసు, మున్సిపల్, వైద్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నాం. భక్తులు సౌకర్యవంతంగా నిమజ్జనం పూర్తిచేసుకోవడానికి అవసరమైన సహాయం అందించాం అని తెలిపారు. ధర్మవరం పట్టణంలో గణపతి నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరగడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# అన్నదానాలు మంచి సాంప్రదాయానికి ప్రతీక వినాయక చవితి పందిర్లలో అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించిన గద్దె క్రాంతి



విజయవాడ, ఎల్లో సింగం న్యూస్

పండుగల సందర్భంలో అన్నదానాలు చేయడం తెలుగు సమాజంలో ఒక గొప్ప సాంప్రదాయమని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఎదుటివారి ఆకలి తీర్చడం ద్వారానే దేవుడు కూడా మనపై కరుణ చూపుతాడని ఆయన అన్నారు. ఆదివారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్ చంద్ర రాజేశ్వరరావు నగర్ వినాయక చవితి పందిర్లలో టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పాల్గొని భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. వినాయక చవితి పందర్లోని కమిటీ సభ్యులు గద్దె క్రాంతికుమార్ కు శాలువాలు అందించి స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ పండుగల ద్వారా పేదా–ధనికా అనే తేడా లేకుండా భక్తులు ఒక్కటిగా కలిసిపోతారని, ఇది సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.వినాయక చవితి పందిర్లలో టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పాల్గొని భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. వినాయక చవితి పందర్లోని కమిటీ సభ్యులు గద్దె క్రాంతికుమార్ కు శాలువాలు అందించి స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ పండుగల ద్వారా పేదా–ధనికా అనే తేడా లేకుండా భక్తులు ఒక్కటిగా కలిసిపోతారని, ఇది సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్నపిల్లల్లో స్నేహభావం, ఐక్యతా స్ఫూర్తి పెంపొందించడంలో భక్తితో కూడిన సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని గద్దె క్రాంతి అన్నారు. మానవతా దృక్పథం కలిగిన సమాజం నిర్మాణానికి ఇలాంటి సేవలు చాలా అవసరమని, వినాయక చవితి వేడుకల్లో యువత చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. వినాయక చవితి పండుగ అంటే భక్తి, ఐక్యత, సత్సంబంధాలకు ప్రతీక అని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పటమట సతీష్ చంద్ర, దయాల శిరీష గాంధీ, పూసర్ల లక్ష్మణ్, జాగరపు బాలు, పెనుగొండ శ్రీను, బద్దా మాణిక్యం, శివలక్ష్మి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- కృష్ణాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహం ఆవిష్కరణ.
- విగ్రహ ఆవిష్కరణ కి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని .
- ఎమ్మెల్యేకి మహిళలు కర్పూర హారతులు పట్టి శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు.
- విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.
- తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుంది అందుకు నిదర్శనం నేనే.
- సామాన్య కార్యకర్తగా నా ప్రస్థానం మొదలై నా కష్టాన్ని గుర్తించి ఎమ్మెల్యే స్థాయికి తీసుకువచ్చారు.





**పాకాల ఆగస్టు 31 (ఎల్లో సింగం)**
అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పాకాల మండలం కృష్ణాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహం ఆవిష్కరణకు రావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల,పేదల పార్టీ తెలుగుదేశం పార్టీ. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ మార్చి 29వ తేదీన 1982లో స్థాపించారు. నందమూరి తారక రామారావు తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పేదల కోసం కిలో 2 రూపాయల బియ్యంతో పాటుగా బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి చరిత్రను సృష్టించిన

నందమూరి తారక రామారావు తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పేదల కోసం కిలో 2 రూపాయల బియ్యంతో పాటుగా బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి చరిత్రను సృష్టించిన వ్యక్తి నందమూరి తారక రామారావు ని కొనియాడారు. నందమూరి తారక రామారావు గురించి చెప్పాలంటే ఆయనంత మహోన్నత వ్యక్తి ఎవ్వరూ వ్యక్తి నందమూరి తారక రామారావు ని కొనియాడారు. నందమూరి తారక రామారావు గురించి చెప్పాలంటే ఆయనంత మహోన్నత వ్యక్తి ఎవ్వరూ ఉండరని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## సమాజంలో అత్యుత్తమ రంగాల్లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనది

- నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది.
- పదవీ విరమణ కార్యక్రమంలో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి




పుట్టపర్తి రూరల్: 31
సమాజంలో అత్యున్నతమైన రంగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడబల్లి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు దాసరి వెంకటేశు కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ దాదాపు 36 సంవత్సరాలు పాటుఎంతో అంకిత భావంతో విద్యారంగం లో సేవలో అందించిన దాసరి వెంకటేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం ఎంతో అదృష్టం అన్నారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. సమాజం మంచి మార్గంలో నడిపించే శక్తి సమస్యలు ప్రతి ఉపాధ్యాయునికి ఉందని అదే మార్గంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు పాత్రను పోషించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండలం ఉపాధ్యాయులు కూటమి పార్టీల నాయకులు విజయ్ కుమార్ శ్రీరాం నాయక్ బొమ్మయ్య శ్రీరామ్ రెడ్డి నాగరాజు పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి..

విజయవాడ,
ప్రతి ఒక్కరూ యోగాను చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ చెప్పారు.కృష్ణా జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి యోగాసన పోటీలు జరిగాయి. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని చాలా చక్కగా నిర్వహించి వరల్డ్ రికార్డును కూడా నమోదు చేశామన్నారు. యోగాను ప్రతి రోజూ సాధన చేయడం ద్వారా శారీరకంగా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా చాలా ప్రశాంతంగా ఉండవచ్చునని చెప్పారు.యోగా ఒక్కటే మార్గమని చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే యోగాను విద్యార్థులతో సాధన చేయించాలని కలెక్టర్ అన్నారు.

## చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

- ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి
- ఆయాలకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే శంకర్



(శ్రీకాకుళం)
విధుల్లో చేరి చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని నూతనంగా నియామకమైన అంగన్‌వాడీ ఆయాలకు ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. నూతనంగా నియామకమైన అంగన్‌వాడీ ఆయాలకు నగరంలోని విశాఖ ఎ కాలనీలో ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీకి వచ్చే మహిళలకు, బాలింతలకు, చిన్నారులకు మంచి సేవలు అందజేయాలని సూచించారు. ఎవరి పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని, మీరు అందించే సేవలే మిమ్మల్ని నలుగురిలో గుర్తింపునిస్తాయని చెప్పారు. ప్రభుత్వం మహిళాభ్యుదయానికి కట్టుబడి ఉందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ పోస్టులకు ఎందరో పోటీ పడి ఉంటారని వారందరిలో మీకు మాత్రమే ఈ ఉద్యోగం వచ్చిందంటే అది మీ ప్రతిభ మాత్రమేనని చెప్పారు. ఈ సందర్భంగా యాత వీధి పొన్నాడ శ్రీ దుర్గ, రాచకట్ల వీధి గుండాల చందన , కస్పా వీధి కల్లేపల్లి సింధుజ, ఈ పోస్టులకు ఎందరో పోటీ పడి ఉంటారని వారందరిలో మీకు మాత్రమే ఈ ఉద్యోగం వచ్చిందంటే అది మీ ప్రతిభ మాత్రమేనని చెప్పారు. ఈ సందర్భంగా యాత వీధి పొన్నాడ శ్రీ దుర్గ, రాచకట్ల వీధి గుండాల చందన , కస్పా వీధి కల్లేపల్లి సింధుజ, శ్రీశైన వీధి ఎం సంతోషిలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉంగటి రమణ, రాయపల్లి అర్జున, అంబటి లక్ష్మీరాజ్యం, చవిటిపల్లి గోవిందరావు, నాగేంద్రయాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి నియోజకవర్గంలో కొందరు ప్రజల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బేబినాయన ఆదివారం బొబ్బిలి కోట లో బొబ్బిలి మండలం పణుకువలస, పక్కి గ్రామాలకు చెందిన లబ్దిదారులు. బొబ్బిలి మండలం పణుకువలస గ్రామానికి చెందిన అమరాపు సత్యవతి (క్యాన్సర్) రూ5.9,150 లు, పక్కి గ్రామానికి చెందిన చిట్టి రూపావతికి రూ1,00,227 ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల టీడీపీ నా యకులు పాల్గొన్నారు..

# గొర్రిపాటి బుచ్చి అప్పారావు విగ్రహం ఆవిష్కరణకి ఆహ్వాన పత్రిక అందుకున్న అచ్చం నాయుడు



విజయనగరం ఎల్లో సింగం

ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రాజెక్ట్ చైర్మన్ కళ్ళెంపూడి జగన్నాథం, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర నాయుడు ఆధ్వర్యంలో ఈరోజు వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు ని గంట్యాడ మండల నాయకులు ఈరోజు నిమ్మాడ క్యాంపు కార్యాలయంలోరాష్ట్ర మంత్రివర్యులు గౌ కొండపల్లి శ్రీనివాస్ సూచన మేరకు మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది వారితో పాటు కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లు విజయ్ కుమార్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రంది అర్జున మహేశ్వరరావు, క్లస్టర్ రండి చిన్న రామనాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గొర్రుపాటి శ్రీనివాసరావు, మండల నాయకులు పరదేశి నాయుడు, పల్లి వెంకటరావు మొదలగువారు పాల్గొన్నారు

# జిందాల్ భూముల్లో పరిశ్రమలు పెట్టరు - నిర్వాసితులకు ఉపాధి కల్పించరు

**- ఎమ్ ఎస్ ఎమ్ యూ లు పేరుతో కూడా మరో భూదోపిడీకే ప్రయత్నానికి వ్యతిరేకంగా మోకాళ్లపై నిరసన**

**- ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆక్షేపణ**



శృంగవరపుకోట, బొడ్డవార ఎల్లో సింగం

18 సంవత్సరాలు క్రితం తీసుకున్న భూముల్లో ఎటువంటి పరిశ్రమ పెట్టని వారు చిన్న మధ్య తరహా పరిశ్రమలు పెట్టేస్తాం, ఉపాధి కల్పిస్తాం, అని చెప్తున్న మాటలన్నీ కుట్రపూరితమే అని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ అన్నారు. ఆదివారం చల్లా జగన్ ఆధ్వర్యంలో జరిగిన జిందాల్ నిర్వాసితుల మోకాళ్ళపై నిల్చుని ఆందోళన నిర్వహించారు ఈ ఆందోళనలో జగన్ మాట్లాడుతూ మీరు మాకు భూములు ఇస్తే కంపెనీలు నిర్మించి భూములు ఇచ్చిన వారందరికీ ఉద్యోగాలు ఇచ్చి, భూములు ఇచ్చిన వారందరికీ కంపెనీలో భూములకు సరి సమానమైన వాటాలు ఇచ్చి మికు ఉన్నతమైన జీవనం కల్పించి ఆదుకుంటామని కుట్రపూరిత మాటల చెప్పి భూమిని మాత్రమే దోచుకున్నారని చల్లా జగన్ అన్నారు, 18 ఏళ్లుగా ఎటువంటి పరిశ్రమ పెట్టకుండా ఉండి ఇప్పుడేమో చిన్న తరహా పరిశ్రమలు (%మీావీఖ% లు) నిర్మిస్తాం ఈ ప్రాంతానికి ఉద్యోగ కల్పన చేస్తాం అని చెప్పడం అంటే "ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరింది " అన్నట్టు ఉందని జగన్ ఆక్షేపం చేశారు జీవో నెంబరు 14 తెచ్చి భూమిని ప్లాట్లుగా వేసి, మొత్తం భూమి కోట్ల రూపాయలుగా మార్చుకొని మరలా ఈ ప్రాంత వనరులనే దోచుకొని తాటిపూడి నీరు, విద్యుత్తు, రోడ్లు,అన్ని సౌకర్యాలు కల్పించిన స్థలాలను జిందాల్ యాజమాన్యం కోట్ల రూపాయలు కొట్టేసే కుట్రే అన్నారు ముందుగా ఇండస్ట్రియల్ రియల్ ఎస్టేట్ చేసి మొత్తం భూమిని వారి అస్తగతం చేసుకునేందుకే ఈ కుట్ర అన్నారు.ముందుగా ఎమ్ ఎస్ ఎమ్ యూ లు పేరుతో తెచ్చిన జీవో నెంబర్ 14 లోని 16వ క్లాసు ప్రకారం ఈ %మీావీఖ% లు కేటాయించిన స్థలాలను 10 ఏళ్ల తర్వాత నచ్చిన వారికి,నచ్చినట్టు అమ్ముకునే స్వేచ్ఛ నిచ్చారన్నారు ఈ విధంగా పేదలు దగ్గర నుంచి తీసుకున్న భూమిని ముందు కంపెనీలు పేరుతో లాక్కొని, తర్వాత చిన్న పరిశ్రమల పేరుతో స్థలాలు గా వేసి తిరిగి కొన్ని వేల కోట్లకు అమ్ముకునే కుట్రే ఇదంతా అని చల్లా జగన్ అన్నారు

కంపెనీ కట్టని, ఉపాధి ఇవ్వని కుట్రపూరిత ప్రకటనలు పక్కనపెట్టి

నిరుపేదలైన దళిత,గిరిజన రైతులకు మరలా ఆ భూమిని తక్షణమే అప్పగించాలని చల్లా జగన్ డిమాండ్ చేశారు పేదల భూమి పేదలకు ఇచ్చేంతవరకు నిరంతరాయామంగా దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు యాజమాన్యం చేస్తున్న కుట్రపూరిత పర్యటనలకు కొంతమంది వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు నిరుపేదలైన దళిత గిరిజన పక్షాన కాకుండా అందర్నీ మోసగించేందుకు సిద్ధపడ్డ జిందాల్ యాజమాన్యం తరపున మాట్లాడటం సరికాదన్నారు

# కేసినేని శివనాద్ (చిన్ని) ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



వీరులపాడు ఎల్లో సింగం

వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేసినేని శివనాద్ (చిన్ని) గారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరులపాడు మండలం జమ్మవరం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ %-% క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, పోటీ తత్వం పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. వికసిత్ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు క్రీడా అవకాశాలు అందించటం అభినందనీయమని అన్నారు.

కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీ కేశినేని వెంకట్ గారితో కలిసి విప్,ఎమ్మెల్యే గారు ఫైనల్లో విజేతగా నిలిచిన జమ్మవరం లెవెన్స్ జట్టుకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామాల వారీగా యువతకు క్రీడా కిట్లను పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కేశినేని ఫౌండేషన్ ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్





నందిగామ ఎల్లో సింగం

కాకాని నగర్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరు కాబడిన చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన తంగిరాల సౌమ్య కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని, ముఖ్యంగా ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి రూపంలో అందిస్తున్న సహాయం ఎంతో మంది జీవితాలకు మేలు చేస్తోందని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రభుత్వం వారి వెన్నంటి నిలబడి తోడ్పాటు అందిస్తుందనే నమ్మకం కలుగుతోందని ఆమె పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి, నేరుగా సహాయం అందించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని ఆమె వివరించారు. సీఎం సహాయనిధి వల్ల పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు కొత్త ఆశతో ముందుకు సాగగలుగుతున్నారని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో లబ్ధిదారులు సీఎం సహాయనిధి ద్వారా అందుతున్న సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సహకారం తమ జీవితంలో కొత్త వెలుగులు నింపిందని పేర్కొన్నారు.

# వినాయక చవితి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోలీస్ ఉన్నత అధికారులు



నందిగామ ఎల్లో సింగం

పట్టణం లొ వాసవి మార్కెట్లో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం నందు ఆదివారం ప్రత్యేక పూజల్లో డిసిపి. మహేశ్వర్ రాజు (ఐపీఎస్) ఏసిపి తిలక్, సీఐ వై వి ఎల్ నాయుడు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ సంతోషకర వాతావరణంలో ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు.

# భువనేశ్వర్ లో జరిగిన ఈస్ట్ కోస్ట్ రైల్వే సమావేశంలో చర్చించిన విషయాలు పై మీడియా సమావేశంలో వెల్లడించిన ఎంపీ కలిశెట్టి



విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు ఈరోజు అశోక్ బంగ్లా నందు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఒడిస్సా, భువనేశ్వర్ చంద్రశేఖర్ పూర్ లో జరిగిన ఈస్ట్ కోస్ట్ రైల్వే సమావేశంలో ఎంపీ పాల్గొని విజయనగరం జిల్లాకు సంబంధించిన రైల్వే సమస్యలపై చర్చించారని తెలియజేసారు. విజయనగరం జిల్లాకు సంబంధించిన పలు రకాల రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు, రైల్వే ప్లాట్ఫారం అభివృద్ధి పనులు, రైల్వే ట్రాక్ నిర్మణాలు, స్టేషన్లో త్రాగునీరు పరిశుభ్రత,ఆహార పదార్థాలు,నాణ్యత విశ్రాంతి గదులు మెయింటినెన్స్, మరుగుదొడ్ల పరిశుభ్రత శానిటైజేషన్ తదితర విషయాలపై చర్చించారని తెలియజేశారు. విజయనగరం రైల్వే స్టేషన్ లో పలురకాల ముఖ్యమైన రైళ్లు ఆగుటకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు , టౌన్ పార్టీ అధ్యక్షులు ప్రసాధుల ప్రసాద్ , పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి ఆకిరి ప్రసాద్,గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి. భాస్కర్ నాయుడు , టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సంతోష్ పాల్గొన్నారు.

# ప్రజలతో క్రిక్కిరిసిన ఎంపీ కార్యాలయం

**- ప్రజల విన్నపాలను ఓపికతో విన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

**- ప్రతి సమస్యకు పరిష్కారాన్ని చూపిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**- ప్రజాసేవే పరమావధి అని ఉద్ఘాటించిన డి.ప్రసాద రావు**

చిత్తూరు ఆగస్టు 31(ఎల్లో సింగం)

చిత్తూరు, లక్ష్మీ నగర్ కాలనీలోని చిత్తూరు ఎంపీ కార్యాలయం ప్రజలతో క్రిక్కిరిసింది. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజలు,తమ అభిమాన నేత, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును కలిసి తమ విన్నపాలను విన్నవించుకునేందుకు క్యూ కట్టారు. వినతిపత్రాలను ఎంపీ దగ్గుమళ్ళకు అందించి , తమ కష్టాలను చెప్పుకున్నారు. దీనికి సానుకూలంగా స్పందించిందిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.వారి ఇబ్బందులని ఓరిమితో విన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారాన్ని చుపారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజాసేవే తనకు పరమావధి అన్నారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని నలుమూల నుంచి వచ్చిన ప్రజలకు బాసటగా నిలవడమే తన ప్రథమ కర్తవ్యం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేయడం సంతృప్తిగా ఉందని ఎంపీ తెలిపారు.



# నంద్యాల మీదుగా తిరుపతికి వారాంతపు ఎక్స్ ప్రెస్ రైలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల(ఎల్లో సింగం)

నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా తిరుపతి పుణ్య క్షేత్రంకు తెలంగాణ రాష్ట్రం చర్లపల్లి నుంచి తిరుపతి, మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి నుండి చర్లపల్లికి స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సెప్టెంబర్ 9 వ తేదీన ప్రారంభమౌతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు చర్లపల్లి బి తిరుపతిబిచర్లపల్లిస్పెషల్ ఎక్స్ప్రెస్ సెప్టెంబర్ నెలలో 9 వ తేదీ నుండి నవంబర్ 25 వ తేదీ వరకు రైలు నెంబర్ 07013 ప్రతి మంగళవారం చర్లపల్లి లో రాత్రి 9:10 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు



బుధవారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి కోవెలకంట్ల మీదుగా వెళుతుందనీ, రైలు నెంబర్ 07014 తిరుపతిబి చర్లపల్లి మళ్ళీ తిరుపతిలో ప్రతి బుధవారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 10:25 గంటలకు చేరుకొని చర్లపల్లికి బయలదేరి గురువారం ఉదయం 8:00 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలో మొత్తం 12 ట్రిప్పులు ఈ ప్రత్యేక వారాంతపు రైలు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్ ప్రెస్ లు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ లోని రైలు ప్రయాణికులు ఈ వారంతపు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను ఉపయోగించాలనిఆమె కోరారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## పేద మధ్య తరగతి వారికి వరం సీఎం రిలీఫ్ ఫండ్ అన్న ఎమ్మెల్యే.

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 31:-

శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదివారం ఎల్కోట మండల కేంద్రంలో గల టిడిపి క్యాంప్ కార్యాలయంలో 15 మందికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో అమలు కాని వైద్యానికి సొంత నిధులు వెచ్చించి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయనిధి వరం లాంటిదని కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం పొంది అర్హులై ఉన్నవారికి సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకోవటం జరుగుతుందని నేడు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఐదు మండలాలలో 15 మంది లబ్ధిదారులకు



సీఎం సహాయని ద్వారా సుమారు11,45,299 లక్షలు విలువ చేసే చెక్కులను అందించడం జరిగిందని సార్వత్రిక ఎన్నికల అనంతరం ఇప్పటివరకు నియోజకవర్గంలో దాదాపు రూ.2.50 కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి కృతజ్ఞతలు తెలిపారు..

1. కోరుకొండ వనిత (మల్లివీడు) - రూ.1,22,847/-
2. కానూరు శ్రావణి (వీరభద్రపురం) - రూ.37,983/-
3. మెంటి ప్రేమ్ నాథ్ (వియ్యంపేట) - రూ.1,38,535/-
4. ఇమంది దుర్గమ్మ (చందులూరు) - రూ.81,000/-
5. జాన గౌరి (తుమికాపల్లి) - రూ.26,974/-
6. మిడతాన కన్నతల్లి (కంటకాపల్లి) - రూ.50,000/-
7. దుల్ల మణికంఠ (అరిగిపాలెం) - రూ.42,362/-
8. వంటాకు వెంకటరమణ (జగ్గయ్యపేట) - రూ.79,255/-
9. పొదిలాపు గౌరి (చిన్న మన్నిపాలెం) - రూ. 35,028/-
10. మౌతికి వరలక్ష్మి (ధర్మవరం) - రూ.70,000/-
11. లెంక అశ్విని (గంగుబూడి) - రూ. 23,163/-
12. పోరిపిరెడ్డి నిస్విక ( చిన మధుపాడ) - రూ. 74,324/-
13. దాసరి రాములమ్మ (కూర్మవరం) - రూ. 75,786/-
14. చీపురుపల్లి సత్తిబాబు (వేపాడ) - రూ. 63,147/-
15. అక్కజోస్యుల వెంకట రుష్యశృంగశర్మ (పొట్నూరు) - రూ. 2,24,892/-

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్,దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ,మాజీ జీడ్పిటీసీ కోళ్ల శ్రీను,ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు,నాగిరెడ్డి ముత్యాల నాయుడు,కర్రీ ఈశ్వరరావు,దుల్ల వెంకటరావు, నాయుడు, లగుడు తిరుపతి రావు, కాశీ విశ్వనాథం, పిల్లా అప్పలరాజు, గొంప దుర్గా ఉమేష్ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసిరెడ్డి లక్ష్మీప్రసన్నని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ : ఎల్లో సింగం

నందిగామ పట్టణం సీఎం రోడ్డు నందు నివాసముంటున్న వాసిరెడ్డి లక్ష్మి ప్రసన్న కాలు శాస్త్ర చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకొనుచుండగా మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమినేతలతో కలిసి వారి స్వగృహంలో కలసి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

# ఎన్ఆర్ఐ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకకు ముఖ్య అతిథి గా హాజరైన ప్రభుత్వ విప్



వీరులపాడు ఎల్లో సింగం

మండలం : పొన్నవరం గ్రామంలో యడ్లపల్లి రాకేష్ (ఎన్ఆర్ఐ) కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకకు కూటమినేతలతో కలసి హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులతో కలిసి కార్తికేయను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# వంతెనకు పొంచి ఉన్న ప్రమాదం

సీతంపేట (ఎల్లో సింగం)



సీతంపేట మండల పరిధిలోని గడిగుజ్జి గ్రామ సమీపంలోని గెడ్డపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. ఇటు సీతంపేట అటు పార్వతీపురం మన్యం జిల్లాకు అనుసంధానంగా ఉన్న ఈ వంతెన అనేక గ్రామాల ప్రజల రాకపోకలకు రవాణాకు ఎంతో ఉపయోగపడుతుంది. 45 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిధిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో వంతెన మీదుగా నీరు ప్రవహించిన నేపథ్యంలో పక్క గోడలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఏమైనా ప్రమాదాలు సంభవిస్తాయో ఏమనని వాహనదారులు చుట్టుపక్కల, గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in